# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం 13 ఆగస్టు 2025 పేజీలు 8


మున్సిపల్ చర్యలు లేని.. రాంబాబు అక్రమ షెడ్డు..



# అధికారుల అండతో..!
# జోరుగా అక్రమ నిర్మాణాలు..!

## టౌన్‌ప్లానింగ్ అధికారి టిపిఎస్ సంజున ఫోన్ ఎత్తకుండా మౌనం..!
## కమిషనర్ వెంకటేష్ నాయకు దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం..!



Toll Free No. for Enquiries : 1800 599 4788
8247619983

REGISTRATION & STAMPS DEPARTMENT
Government of Telangana

Sri Anumula Revanth Reddy, Hon'ble Chief Minister of Telangana
Sri Ponguleti Srinivasa Reddy, Hon'ble Minister for Revenue, Telangana

Home | About Us | Organization | Acts&Rules | FAQ's | RTI Act | Downloads | Citizen's Charter | Ready Reckoner | CDDB | Login

**Prohibited Properties 2**

| District Name | Mandal Name | Village | Survey No |
|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | DUNDIGAL GANDIMAISAMMA | DOMMARA POCHAMPALLE | 169 |

**Prohibited Properties in Rural Prohibited Register**

Search

| Sro Name [Sro Code] | Survey No. | Sub Sy No. | Plot No. | Extent(Unit) | Volume No. / Page No. | Reason | Letter/Memo/Order/Notification No. / Letter/Memo/Order/Notification Date | Remarks | Authority |
|---|---|---|---|---|---|---|---|---|---|
| MEDCHAL (R.O) [1504] | 169 | - | - | 5.0(C) | 1 / 21 | Govt Land | G.O.MS.NO.283 / 09-03-2005 | GAZETTE NOTIFICATION NUMBER 134 DATED. 10/03/2005 | |
| MEDCHAL (R.O) [1504] | 169 | - | - | 0.05() | - / - | Govt Land | LR.NO E1/MDL/D1/1532/2017 / 24-07-2024 | State Government | |

**Prohibited Properties in Urban Prohibited Register**

Search

| Sro Name [Sro Code] | Ward-Block | Door No. | Town Sy No. | Town Sub Sy No. | Combined Town Sy No. | Revenue Survey No. | Revenue Sub Sy No. | Plot No | Extent (Unit) | Volume No. / Page No. | Reason | Letter/Memo/Order/Notification No. / Letter/Memo/Order/Notification Date | Remarks | Authority |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| No property is found to be prohibited in this village with given details | | | | | | | | | | | | | | |

Back

The information provided online is updated, and no physical visit is required. Copyright © All rights reserved with Registration & Stamps Dept, Government of Telangana

సర్వే నెం.169 ప్రభుత్వ నిషేధిత జాబితాలో ఉన్నట్టు ఆధారాలు..

- ప్రభుత్వ నిషేధిత భూమి కలుపుకుని..! రాంబాబు అక్రమ షెడ్డు నిర్మాణం..!
- దొమ్మర పోచంపల్లిలో కాంగ్రెస్ నేతల సిఫార్సులతో 2 అక్రమ షెడ్లు..
- బహుదూర్‌పల్లిలో ఫంక్షన్ హాల్ పక్కనే మాజీ సర్పంచ్ అక్రమ నిర్మాణం..
- కమిషనర్-టిపిఎస్ అధికారులు బహిరంగ సహకారంతో విచ్చలవిడి కట్టడాలు..

దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెం.169 నిషేధిత ప్రభుత్వ భూమిగా "రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్" విభాగంలో 22 ఎలో నిషేధిత జాబితాలో ఉన్న గవర్నమెంట్ స్థలంలో రాంబాబు, అక్రమ షెడ్లు నిర్మించి, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలతో ప్రారంభోత్సవ కార్యక్రమం పూర్తి.. దొమ్మర పోచంపల్లిలో కాంగ్రెస్ నేతల సిఫార్సులతో, 2 అక్రమ షెడ్ల నిర్మాణం, టిపిఎస్ సంజున ఆదేశాలతో కూల్చివేతలు.. అధికారుల అండతో షెడ్లనిర్మాణం పూర్తి.. బహుదూర్ పల్లిలో ఓ ఫంక్షన్ హాల్ పక్కనే కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ 900 గజాల్లో అక్రమ నిర్మాణం.. ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారంలో, మున్సిపల్ అధికారులు ప్రేక్షకపాత్ర..! ఇప్పటికే ప్రభుత్వ భూముల కబ్జాలను ప్రోత్సాహించే దుండిగల్ తహశీల్దార్..! ప్రభుత్వ నిషేధిత జాబితాలో (22ఎ) అక్రమ షెడ్లపై చర్యలు శూన్యం..! అక్రమ కట్టడాలకు, దుండిగల్ మున్సిపల్ అధికారుల అండతో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ..! పైనుండి ఒత్తిడి లేకుండా ఉన్నతాధికారులకు వాటాలు పంపిస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్,ఆగస్టు 12:



నర్సాపూర్ హైవే మూల మలుపులో ప్రమాదకరంగా..



బహుదూర్‌పల్లిలో 900 గజాల్లో పర్మిషన్ లేని ప్రమాదకర నిర్మాణం..

-2లో

- దొమ్మర పోచంపల్లి సర్వే నెం.169 నిషేధిత ప్రభుత్వ భూమిలో రాంబాబు షెడ్డు..
- నిరుపయోగంగా ఉన్న ఓ షెడ్డుకు..! కొత్తగా మరో అక్రమ షెడ్డు నిర్మాణం..!
- నేతల చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు రాంబాబుకి కొత్తేమి కాదు..!
- అధికారులకు ముడుపులు..! అక్రమ షెడ్లకు ప్రారంభోత్సవాలు..
- గతంలో 2021లోనూ రింగ్‌రోడ్డు సమీపంలో సుమారు ఎకరం స్థలంలో అక్రమ షెడ్లు..
- ఇప్పుడు గండిమైసమ్మలోనూ మరో అక్రమ షెడ్డుకు ప్రారంభోత్సవం..!
- పత్రికల్లో వచ్చినా చర్యలు తీసుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు..

## చందానగర్ ఖజానా జువెలర్స్ లో
# దొంగల బీభత్సం...
## సిబ్బందిపై కాల్పులు




- ఆరుగురు సభ్యుల దొంగల ముఠా దాడి
- అసిస్టెంట్ మేనేజర్ పై కాల్పులు
- దొంగల కోసం గాలిస్తున్న 10 పోలీసు బృందాలు

-3 లో

## స్వాతంత్ర్య సమరయోధుల పింఛను
# సమస్యలు పరిష్కరించండి
## అధికారులకు బండి సంజయ్ ఆదేశం

హైదరాబాద్ పెన్ పవర్:స్వాతంత్ర్య సమరయోధుల పింఛను సమస్యలను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. ఆయన మంగళవారం దిల్లీలోని తన కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల పునరావాస విభాగం, దేశంలోని శత్రు ఆస్తుల సంరక్షణ విభాగం అధికారులతో

-3 లో



# అధికారుల అండతో..!జోరుగా అక్రమ నిర్మాణాలు..!



కూల్చవేతకు ముందు మొదటి షెడ్డు ఇలా.



కూల్చివేతకు ముందు 2వ షెడ్డు ఇలా..

## వ్యవసాయ భూమిలో అక్రమ షెడ్లు..

దుండిగల్ మున్సిపల్ పరిధి దొమ్మర పోచంపల్లిలోని సర్వే నెంబర్.126, 127 మెగా కంపెనీ సమీపంలో వ్యవసాయ భూమిలో , ఎలాంటి నాలా కన్వర్షన్‌లు లేవు..! మున్సిపల్, హెచ్ఎండిఏ, అనుమతులు లేకుండా..! దర్జాగా అక్రమ షెడ్ల నిర్మాణంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. సంబంధిత అక్రమ షెడ్లపై, దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారి టిపిఎస్ సంజునా ఆదేశాలతో.. మూడు రోజుల క్రితం పనులు చేస్తుండగా ఈ రెండు అక్రమ షెడ్లను టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కూల్చేసినప్పటికీ..! ఆ రెండు అక్రమ షెడ్లు కూడా ఇప్పుడు పూర్తికావచ్చాయి.. మూడు రోజులుగా కమిషనర్-టిపిఎస్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు లేకపోగా, కూల్చేసిన ఆ రెండు అక్రమ షెడ్లకు రంగులు వేయడం విశేషం.. అధికారుల వైఫల్యమా..? సహకారమో జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా దృష్టి సారించాలి..!

**ఏదిఏమైనప్పటికీ దుండిగల్ మున్సిపల్ అధికారులు, నేతల మెప్పుపొందే క్రమంలో..! ప్రమాదకర అక్రమ నిర్మాణాలను కూడా ప్రోత్సహిస్తున్నారని గమనించాలి.. లోకల్‌బాడీ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, దుండిగల్ మున్సిపాలిటీపై పర్యవేక్షణ లేకపోవడం, అధికారులు రెచ్చిపోతున్నారు.. కమిషనర్-టిపిఎస్ నిర్లక్ష్యం, ప్రజలకు ప్రమాదాలు తలపెట్టే విధంగా ఉన్నాయని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. రాంబాబు అక్రమ షెడ్డు పూర్తయింది.. టిపిఎస్ సంజునా కూల్చేసిన ఆ రెండు అక్రమ షెడ్లు కూడా తుది దశలో ఉన్నాయి.. బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ అక్రమ నిర్మాణం, 900 గజాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌గా రూపు దిద్దుకుంటుంది.. చర్యలకు తావులేని మున్సిపాలిటీగా దుండిగల్ మున్సిపాలిటీ మేడ్చల్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉంటుంది..**



బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ అక్రమ నిర్మాణంపై పెన్ పవర్ వార్తా కథనం..

- మొదటి పేజీ తరువాయి

దుండిగల్ మున్సిపల్ అండ్ రెవెన్యూ అధికారుల బరితెగింపు విధులు..! ప్రజల ఆస్తులను హరిస్తున్నాయి..! ప్రమాదకర కట్టడాలకు దారితీస్తున్నాయి.. ఈ దుండిగల్ మున్సిపాలిటీలో "కమిషనర్- టౌన్‌ప్లానింగ్ అధికారి" టిజి-బిపాస్ చట్టాన్ని మూటకట్టి మూలన పడేశారు..! ఫిర్యాదులు చేసినా..! పత్రికల్లో వార్తలు వచ్చినా..! కమిషనర్-టిపిఎస్" డోంట్ కేర్ అంటూ బరితెగించి, అక్రమార్కులకు సహకరించడం పరిపాటిగా మారింది.. దుండిగల్ మున్సిపాలిటీలో "టిజి-బిపాస్" చట్టంకంటే అధికారపార్టీ నేతల "సిఫార్సులే" చట్టంగా భావిస్తారు..! స్వామి కార్యం, స్వ కార్యానికే ప్రాధాన్యత ఇస్తారు.. దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెం..169 ప్రభుత్వ భూమిగా, నేటికీ నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ..! అధికార, ప్రతిపక్ష నేతల అండ, దండా ఉన్న అక్రమ షెడ్ల రాంబుకు, అధికారుల అనుగ్రహం కూడా దండిగానే లభిస్తుందని, ఈ అక్రమ షెడ్డుతో స్పష్టమవుతుంది..! మరోవైపు అధికారుల తీరు ప్రభుత్వ ఆస్తులకు గండంగా తయారైంది.. అక్రమ నిర్మాణాలకు ఈ మున్సిపాలిటీలో అనుమతులు అవసరం లేదు.. అధికారుల అభయ హస్తం ఉంటే చాలు..! సర్వే నెం.169 ప్రభుత్వ ద భూమిగా ఉందని దుండిగల్ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా..! వారం రోజులుగా దాటవేసే ధోరణితో అధికారులు వ్యవహరిస్తున్నారు.. ప్రారంభంలోనే మున్సిపల్ సిబ్బంది కూల్చేసిన రాంబాబు అక్రమ షెడ్డు నిర్మాణం పూర్తిచేసి, ప్రారంభోత్సవం ముగిసినా చర్యల్లేవు..!

## ప్రమాదకర మలుపులో..! వాహనాలు అదుపు తప్పితే..?

బహుదూర్‌పల్లి పరిధిలో మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ పక్కనే నిర్మించే, ఈ అక్రమ కట్టడంపై..!మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు తలపెట్టే విధంగా ఉంది.. 200 ఫీట్ల నర్సాపూర్ హైవే పక్కన నిర్మాణాలు అత్యంత భద్రతా ప్రమాణాలు పాటించాలి..! కానీ ప్రమాదాలను ప్రోత్సహించే విధంగా టౌన్‌ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారు.. నర్సాపూర్ హైవే రోడ్డు పోగా, నిర్మాణానికి కనీస సెట్‌బ్యాకులు సమారు 20-30 ఫీట్లు వదలాలి.. మొత్తం దాదాపు రోడ్డుతో కలుపుకుని, దాదాపు 50 ఫీట్లకు పైగా వెనక్కిజరిగి నిర్మాణం చేపట్టాలి.. అనుమతులు లేకపోయినా..! సెట్‌బ్యాకులు కూడా పాటించడం లేదు.. మరో భయంకర విషయం ఏమిటంటే..! సంబంధిత అక్రమ నిర్మాణం, హైవే మూలమలుపు మీదనే ఉండటం అత్యంత ప్రమాదకరం.. హైవేపై వేగంగా దూసుకెళ్ళే వాహనాలు అదుపు తప్పితే పరిస్థితి ఏంటి..? షాపింగ్ కాంప్లెక్స్‌లోకి దూసుకెళ్లితే, కమిషనర్-టిపిఎస్ బాధ్యత వహిస్తారా..? అంటూ పలువు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..



రాంబాబు అక్రమ షెడ్డుపై పెన్ పవర్, వార్తా కథనం..



మూడు రోజుల క్రితం.. ఒక షెడ్డు కూల్చేసిన మున్సిపల్ అధికారులు..

## నర్సాపూర్ హైవే ఎఫెక్ట్‌లో..!

దుండిగల్ మున్సిపల్ అధికారులు "చేతులు కాలాక ఆకులు పట్టుకున్న" చందంగా వ్యవహరిస్తున్నారు.. అధికారపార్టీ నేతలు అంటే చాలు, చెమటలు పడుతున్నాయి..!బహుదూర్‌పల్లి అక్రమ కట్టడం నర్సాపూర్ రహదారి ఎఫెక్ట్‌లో ఉందని, 900 గజాల్లో నిర్మించే భారీ అక్రమ నిర్మాణం..! "సెల్లార్ ప్లస్ మూడు అంతస్తులు" కమర్షియల్ కాంప్లెక్స్‌గా రూపు దిద్దుకుంటోంది..అనుమతుల్లేని ఈ అక్రమ కట్టడం వాడుకలోకి వచ్చిందంటే, ప్రజల ప్రాణాలకి ముప్పు వాటిల్లేప్రమాదం లేకపోలేదు.. ఓవైపు హైవే రోడ్డు ఎఫెక్ట్‌లో..! మరోవైపు సెట్‌బ్యాకులు జీరో..! మున్సిపల్ అనుమతులు లేవు..! నిబంధనలకు తిలోదకాలు..! ఈ ప్రమాదకర అక్రమ నిర్మాణం వ్యవహారంలో కమిషనర్-టిపిఎస్ కీలకంగా సహకరిస్తున్నట్టు సమాచారం..

## 900 గజాల్లో కాంగ్రెస్ నాయకుని అక్రమ కట్టడం..!

దుండిగల్ మున్సిపల్ బహుదూర్‌పల్లి పరిధిలోని, ప్రమాదకర మూల మలుపు వద్ద, ఫంక్షన్ హాల్ పక్కనే..! 200 ఫీట్ల రోడ్డు నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన నిర్మించే, ఓ భారీ అక్రమ కట్టడానికి టౌన్‌ప్లానింగ్ అధికారులు బహిరంగంగానే సహకరిస్తున్నారని స్పష్టమవుతుంది.. బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్, గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నాయకునికి చెందిన సుమారు 900 గజాల్లో నిర్మించే అక్రమ కట్టడానికి, ఎలాంటి అనుమతుల్లేవు.. కనీస నిబంధనలు పాటించకుండా ప్రమాదకమగా కమర్షియల్ కాంప్లెక్స్‌కి, కమిషనర్, టిపిఎస్ సహకరిస్తున్నారు.. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ అండ్ టౌన్‌ప్లానింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్ళినా, వార్త రాయండి తమకేమి సంబంధం లేదని చెబుతున్న అధికారులు.. చర్యలపై మాట్లాడక పోవడం అధికారుల బాధ్యతా రహితం.. మరోవైపు ప్రయోజనం శూన్యం.. అధికార పార్టీ నేత అయినందునే చర్యలు లేవా..? లేక ముడుపులు స్వీకరించారా అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..



మున్సిపల్ అధికారుల సహకారంతో ప్రస్తుతం ఇలా..

## చందానగర్ ఖజానా

### జువెలర్స్ లో దొంగల బీభత్సం...

# సిబ్బందిపై కాల్పులు

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ శివారు చందానగర్ లో దొంగలు రెచ్చిపోయారు. చందానగర్ లోని ప్రముఖ నగల దుకాణం ఖజానా జువెలర్స్ లో దొంగలు దోపిడీకి యత్నించారు. దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో అడ్డుకున్న సిబ్బందిపై దాడి చేయడమే కాకుండా, కాల్పులు కూడా జరిపారు. ఈ కాల్పుల్లో సిబ్బందికి గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేయడంతో దొంగలు పారిపోయారు. పరారైన దొంగల కోసం పోలీసులు గాలిస్తున్నారు. గాయపడిన వారిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. దొంగలు తొలుత ఖజానా జువెలర్స్ గేట్ వద్ద ఉన్న సిబ్బందిని గాయపరిచి లోపలకు ప్రవేశించారు. ఆ తర్వాత షాపు లోపల ఎదురు తిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. లాకర్ కీ ఇవ్వడానికి నిరాకరించిన అసిస్టెంట్ మేనేజర్ సతీశ్ పై కాల్పులు జరిపారు. దీంతో ఆయన కాలులోకి ఒక బుల్లెట్ దూసుకెళ్లింది. షాపు లోపల నగలు ఉన్న స్టాల్స్ ను పగులగొట్టారు. తుపాకీతో సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఈ దొంగల ముఠాలో మొత్తం ఆరుగురు సభ్యులు ఉన్నట్టు సమాచారం. దొంగలు దొరికిన కాడికి దోచుకుని పరారయ్యారు. ఎక్కువగా వెండి వస్తువులు చోరీకి గురైనట్టు సమాచారం. దొంగలు జహీరాబాద్ వైపు పారిపోగా... జిల్లా సరిహద్దు పోలీసులను అధికారులు అప్రమత్తం చేశారు. పరారైన దుండగుల కోసం 10 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో చందానగర్ లో భయానక వాతావరణం నెలకొంది.

### స్వాతంత్ర్య సమరయోధుల పింఛను

# సమస్యలు పరిష్కరించండి

- మొదటి పేజీ తరువాయి

సమీక్ష నిర్వహించారు. స్వాతంత్ర్య సైనిక్ సత్కార్ యోజన కింద పెండింగ్‌లో ఉన్న స్వాతంత్ర్య సమరయోధులు, వారిపై ఆధారపడిన జీవిత భాగస్వాములు, కుమార్తెల పింఛను కేసులను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

**రామచందర్‌రావు హౌస్ అరెస్టు**

జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లి ఆలయం విషయంలో ప్రభుత్వం తప్పు చేసిందని, అందుకే భాజపా నాయకులను రానీయడం లేదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. మంగళవారం పెద్దమ్మతల్లి ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమానికి హాజరుకాకుండా ఆయనను తార్నాకలోని నివాసంలో ఓయూ పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ హిందువులు పండగలు చేసుకుంటే భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని ఎందుకు అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. రామచందర్‌రావును పోలీసులు హౌస్ అరెస్టు చేయడం కాంగ్రెస్ అరాచక పాలనకు నిదర్శనమని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి తన ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరిని బయటపెట్టిందని ఎంపీ డీకే అరుణ, ఇతర భాజపా నాయకులు తీవ్రంగా ఖండించారు.

# వెహికల్ ఓనర్స్‌కు గుడ్‌న్యూస్..

# పాతడీజిల్,పెట్రోల్ వాహనాలపై చర్యల్లేవ్



హైదరాబాద్ పెన్ పవర్:ఢిల్లీ-ఎన్‌సిఆర్ పరిధిలోని నివసించే వాహన యజమానులకు గుడ్ న్యూస్. పాత వాహనాల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. పదేళ్ల పైబడిన పాత డీజిల్ వాహనాలు,పదిహేనేళ్ల పైబడిన పెట్రోల్ వాహనాలపై ఎటువంటి శిక్షార్హమైన చర్యలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అటువంటి వాహనాలపై బలవంతపు చర్యలు తీసుకోవడం జరగదని కూడా కోర్టు పేర్కొంది.
పాత డీజిల్ పెట్రోల్ వాహనాలకు రద్దు చేస్తూ తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి నేతృత్వంలోని ధర్మాసనం కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో స్పందించాలని కోరింది. ఈ గడువు తర్వాత కేసును తిరిగి విచారణకు చేపడతామని ధర్మాసనం తెలిపింది. ఈ తీర్పు వేల మంది వాహన యజమానులకు పెద్ద ఊరటనిచ్చింది.

**నో ఫ్యూయెల్ ఫర్ ఓల్డ్ వెహికల్స్ పాలసీ నిలిపివేత**

జులై ప్రారంభంలో ఢిల్లీ సీఎం రేఖ గుప్తా ప్రభుత్వం నో ఫ్యూయెల్ ఫర్ ఓల్డ్ వెహికల్స్ సిస్టమ్ తీసుకొచ్చారు. పాత వాహనాలకు ఇంధన సరఫరాను నిలిపివేయడం ద్వారా కాలుష్యాన్ని అరికట్టడం ఈ చర్య లక్ష్యం. అయితే ఈ చర్యతో ప్రజా వ్యతిరేకత రావడంతో ప్రకటించిన రెండు రోజులకే నిలిపివేశారు. లాజిస్టికల్ సవాళ్లను ఎదుర్కొంటున్నామని, నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవని ప్రభుత్వం తెలిపింది.
అయితే నవంబర్ 1 నుంచి ఢిల్లీ-ఎన్‌సిఆర్ అంతటా పాత వాహనాలకు ఇంధనం నింపడంపై నిషేధాన్ని అమలు చేయాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశించింది. ఈ ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడాలంటే పాత వాహనాలపై ఆంక్షలు తప్పనిసరి అని స్పష్టం చేసింది.

**సుప్రీంకోర్టులో సవాల్..**

ఆ తర్వాత ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆంక్షలకు శాస్త్రీయ ఆధారం లేదని వాదించింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో 10 ఏళ్ల డీజిల్,15 ఏళ్ల పెట్రోల్ వాహనాలపై నిషేధాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు 2018లో ఇచ్చిన ఉత్తర్వును సమీక్షించాలని కూడా దాని పిటిషన్ కోరింది. ఈ నిషేధం2015 నాటివి. 2015లో పాత వాహనాలపై నిషేధం ప్రారంభమైంది, పెరుగుతున్న కాలుష్య స్థాయిలను ఎదుర్కోవడానికి ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో పాత వాహనాలను నడపకుండా నిషేధించాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశించింది. ఈ ఉత్తర్వును 2018లో సుప్రీంకోర్టు సమర్థించింది.
సుప్రీంకోర్టు తాజా తీర్పుతో వేలాది మంది వాహన యజమానులకు తాత్కాలికంగా ఉపశమనం లభించింది. ఈ వివాదంపై తుది నిర్ణయం కోసం ప్రభుత్వాల స్పందన తర్వాత సుప్రీంకోర్టు మరోసారి విచారించనుంది.

## సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసు సిట్ కు అప్పగించాం: నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్



హైదరాబాద్ పెన్ పవర్: సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసును సిట్ కు బదిలీ చేసినట్లు నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఆగస్టు 12న ఆమె మీడియాతో మాట్లాడారు. జులైలో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నట్లు చెప్పారు. ఈ కేసులో మొదట 8 మందిని, తర్వాత 16 మందిని అరెస్టు చేశామని, అరెస్ట్ అయిన వారిలో వైద్యులు, ఏజెంట్లు ఉన్నారని తెలిపారు. రెండో కేసులో చనిపోయిన బేబీని చూపించి బాధితుల నుంచి రూ.10 నుంచి రూ.20 లక్షలు వసూలు చేశారని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాను నిలిపివేశామని, గైనకాలజీ డాక్టర్ సూరి శ్రీమతి పేరుతో ఉన్న లైసెన్స్ నంబర్, లెటర్ హెడ్స్తో వీరు అక్రమాలు చేశారన్నారు. ఆమె ఫిర్యాదు చేయడంతో మరో కేసు నమోదు చేశామన్నారు. సికింద్రాబాద్ లో సృష్టి సెంటరు అనుమతులు లేకుండానే నడిపిస్తున్నారని తెలిపారు. ప్రధాన ఏజెంట్ అయిన ధనశ్రీ సంతోషి మరికొందరిని సబ్ ఏజెంట్లుగా నియమించుకొని నెట్ వర్క్ విస్తరించిందని వెల్లడించారు. విశాఖ నుంచి పిల్లల వైద్యురాలు విద్యుల్లత, వైద్యులు రవి, ఉష వీరి కోసం పనిచేశారని తెలిపారు.
ఈ కేసులో సరోగసీ, అండదానం చేసే వారిగా కొందరు మహిళా ఏజెంట్లు నటించారని, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మా వర్కర్లు కూడా ఈ కేసులో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. 9 నెలలు పూర్తవుతున్న గర్భవతులను గుర్తించి సరోగసీ కోసం వచ్చిన తల్లిదండ్రులకు అప్పగించేవారన్నారు. మగ బిడ్డకు రూ. 4.5 లక్షలు, ఆడబిడ్డ రూ. 3లక్షల ధర నిర్ణయించారని తెలిపారు. ఇలాంటి సెంటర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమతులు ఉన్న వాటినే సంప్ర దించాలని డీసీపీ సూచించారు.

## వికారాబాద్ కలెక్టరేట్ లో ఏసీబీ సోదాలు..లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కైన మహిళా ఉద్యోగి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది ఏసీబీ. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది ఏసీబీ. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు.లేటెస్ట్ గా ఆగస్టు 12న వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులు సోదాలు చేయగా ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది మహిళా ఉద్యోగి సుజాత. కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది సుజాత. కాంగ్రెస్? అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ఫ్రీ హ్యాండ్? ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్?ఫ్రీ నంబర్?ను, వాట్సాప్? నంబర్?ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.

## సహనం కోల్పోయిన ఎంపీ జయబచన్.. సెల్ఫీ విషయంలో ఓ వ్యక్తిపై ఆగ్రహం



**హైదరాబాద్ పెన్ పవర్:**సీనియర్ నటి, రాజకీయ నేత, సమాజ్ వాది పార్టీ ఎంపీ జయబచన్ సహనం కోల్పోయారు. సెల్ఫీ విషయంలో ఓ వ్యక్తిని తిట్టారు. దగ్గరగా వచ్చి సెల్ఫీ తీసుకునేందుకు ప్రయత్నించిన అతడిని ఏం చేస్తున్నారు మీరు అంటూ దూరంగా నెట్టివేశారు. ఢిల్లీలో ఓ కార్యక్రమానికి హాజరైన జయబచన్ తనతో సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని నెట్టివేసి తిడుతున్న వీడియో వైరల్ అవుతోంది. నెట్టింట తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ సంఘటన కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో మంగళవారం(ఆగస్టు 12) జరిగింది. సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ చేయబడిన ఈ వీడియోలో బచ్చన్ క్లబ్ వైపు నడుస్తున్నట్లు కనిపిస్తుంది. ఆమె అనుమతి లేకుండా సెల్ఫీ తీసుకోవడానికి ఓ వ్యక్తి ఆమె దగ్గరగా వస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే జయా బచ్చన్ అతన్ని దూరంగా నెట్టివేసి క్యా కర్ రహే హై ఆప్ అంటూ కోపంగా ప్రశ్నించినట్లు అక్కడున్న వారంతా ఆమె చర్యలతో షాక్ అయినట్లు కనిపిస్తోంది.అభిమానులు లేదా మీడియా అనుమతి లేకుండా ఆమెను ఫోటో తీయడానికి ప్రయత్నించడం పట్ల బచ్చన్ తీవ్రంగా స్పందించడం ఇదే మొదటిసారి కాదు. ఫొటోగ్రాఫర్లు, ప్రజలతో ఆమె వ్యవహరించిన తీరు గతంలో కూడా చర్చకు దారి తీశాయి. ఈ వీడియో ఆన్‌లైన్‌లో మిశ్రమ స్పందనలను రేకెత్తించింది. చాలా మంది సోషల్ మీడియా యూజర్లు జయాబచ్చన్ ప్రవర్తనను విమర్శించారు. ఇది సరియైంది కాదు, అహంకారం అని ఘాటుగా స్పందించారు. ప్రజాసేవలో ఉన్న వ్యక్తిగా, పార్లమెంటు సభ్యురాలిగా ఆమె ప్రవర్తనను ప్రశ్నిస్తూ చాలామంది నెటిజన్లు పోస్టులు షేర్ చేశారు. అయితే కొంతమంది ఆమెను సమర్థించారు. ఆ వ్యక్తి ఆమె అనుమతి లేకుండా ఆమె సెల్ఫీలు తీయడం సరికాదని వాదించారు. సెలబ్రిటీలను గౌరవించాల్సిన ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.

# ఢిల్లీలో పాత వాహనాల ఓనర్లకు రిలీఫ్.. సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు..!



**హైదరాబాద్ పెన్ పవర్:**జూలై 1, 2025 నుంచి ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో 15 ఏళ్ల కంటే పాతవైన పెట్రోల్ వాహనాలు, 10 ఏళ్ల కంటే పాత డీజిల్ వెహికల్స్ కు ఇంధన విక్రయాలను నిలిపివేయాలంటూ నిబంధనలు తెచ్చింది ఢిల్లీ సర్కార్. నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా కాలం చెల్లిన వాహనాలను రోడ్లపైకి రాకుండా అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అక్కడి ప్రజలకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతోంది.

ఈ అంశంపై ప్రస్తుతం సుప్రీం కోర్టులో వాదనలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా సుప్రీం ధర్మాసనం తదుపరి వాయిదా వరకు పాత వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ మధ్యంతర ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఈకేసు తదుపరి విచారణను కోర్టు 4 వారాలకు వాయిదా వేసింది. వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు 2018లో తాము తీసుకొచ్చిన నిబంధనల అమలుపై పునరాలోచన చేయాలని ఢిల్లీ సర్కార్ కోర్టును అభ్యర్థించింది.

ప్రైవేట్ యాజమానుల వాహనాలు తక్కువగా ఉపయోగించవచ్చుని దశాబ్దం తర్వాత వాటిని విక్రయించాలని.. అలాగే రవాణాకు ఉపయోగించే టాక్సీ వంటి కమర్షియల్ వాహనం సంవత్సరంలోనే 2 లక్షల కిలోమీటర్లు తిరిగినప్పటికీ వాటి జీవితకాలం ముగిసేంతవరకు రోడ్లపైనే తిరుగుతున్నాయని ప్రభుత్వం తరపు న్యాయవాది తుషార్ మెహతా ఎత్తిచూపారు. ఈ వివాదంపై మరోవైపు వాదనలు వినకుండా ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం చెప్పింది. ప్రభుత్వం తీసుకొస్తున్న గంపగుత్తు నిబంధనలు టెక్నికల్ గా అలాగే శాస్త్రీయంగా సరైనది కాదనే వాదనలు కూడా ఉన్నాయి.

ఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రధానంగా మధ్య తరగతి అలాగే అల్పాదాయ వర్గాలపై ఎక్కువ ప్రభావాన్ని

చూపనుంది. ఎందుకంటే వీరు తమ ఉపాధి కోసం ఎక్కువగా పాత వాహనాలను కొని ఉపయోగిస్తుంటారు. దీనిపై పూర్తి స్థాయి శాస్త్రీయమైన విధానంతో పాటు డేటా కూడా అవసరమని పర్యావరణ మంత్రి మజిందర్ సింగ్ సిర్సా చెప్పారు.

# జూలైలో తగ్గిన రిటైల్ ద్రవ్యోల్బణం.. ఆ ఖర్చులు మాత్రం పెరిగాయ్!




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలకు తగ్గుతున్నాయి. 2017 తర్వాత జూలై నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 1.55 శాతంగా రికార్డ్ అయ్యింది. దాదాపు 8 ఏళ్ల కనిష్ఠాలకు రిటైల్ ద్రవ్యోల్బణం చేరుకుంది. దీంతో వరుసగా 9వ నెల కూడా ద్రవ్యోల్బణం తగ్గటంతో ప్రజలకు ఉపశమనం లభించింది.

ఇక ఆహార ధరల ద్రవ్యోల్బణం – 1.76 శాతంగా నమోదు కాగా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ద్రవ్యోల్బణం జూలై నెలలో 2.10 శాతంగా ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ద్రవ్యోల్బణం తగ్గటానికి ప్రధానంగా పప్పు ధాన్యాలు, కూరగాయలు, తృణ ధాన్యాలు, గుడ్లు, చక్కెర, విద్య, రవాణా, కమ్యూనికేషన్ వంటి వాటి రేట్లు తగ్గటమేనని డేటా చెబుతోంది.

దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో సీపీఐ ద్రవ్యోల్బణం జూన్ నెలలో 1.72 శాతం నుంచి జూలైలో 1.18 శాతానికి తగ్గింది. అలాగే ఇక్కడ ఆహార ద్రవ్యోల్బణం – 1.74 శాతంగా ఉంది. ఇక పట్టణ ప్రాంతాల్లో సీపీఐ ద్రవ్యోల్బణం 2.05 శాతంగా జూలైలో నమోదుకాగా.. ఆహార ద్రవ్యోల్బణం –1.90 శాతంగా ఉన్నట్లు వెల్లడైంది. ఇక ట్రాన్స్ పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ ద్రవ్యోల్బణం జూలై మాసంలో 2.12 శాతంగా ఉంది. ఇక హౌసింగ్ ద్రవ్యోల్బణం 3.17 శాతం, ఎడ్యుకేషన్ ద్రవ్యోల్బణం 4 శాతంతో తగ్గుదలను నమోదు చేశాయి. అయితే హెల్త్ ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగి 4.57 శాతంగా ఉన్నాయి. అలాగే ఇంధన ద్రవ్యోల్బణంగా కూడా స్వల్పంగా పెరిగి 2.67 శాతంగా ఉంది.

# సినిమా ఇండస్ట్రీలో డబ్బుతో కొనలేని ఏకైక వ్యక్తి ఆర్. నారాయణ మూర్తి: డైరెక్టర్ త్రివిక్రమ్



పీపుల్ స్టార్ ఆర్. నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ మూవీ ఆగస్టు 22 న విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు త్రివిక్రమ్?కు స్పెషల్ షో ప్రదర్శించారు. ఈ క్రమంలో ఇవాళ (ఆగస్టు12న) నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో డైరెక్టర్ త్రివిక్రమ్ తన మనసులో మాట పంచుకున్నారు.

త్రివిక్రమ్ మాట్లాడుతూ.. "ఆర్. నారాయణ మూర్తి కెరీర్లో 32 సినిమాల ప్రయాణం. ఇదేమి చిన్న ప్రయాణం కాదు. సినిమా ఆడటం, ఆడకపోవడం పక్కన పెట్టేస్తే.. 'నారాయణ మూర్తి' వన్ మ్యాన్ ఆర్మీ. ఆయన చేసే యుద్ధంలో రాజు ఆయనే.. సైన్యాధిపతి ఆయనే.. చివరికి సైనికుడి కూడా ఆయనే. ఈ ఒక్కమనిషిలో సినిమా ఆలోచన పుట్టిన దగ్గరి నుంచి, తెరకెక్కించి, చివరికి రిలీజ్ చేసి జనం ముందు తీసుకెళ్లే వరకు.. ప్రయత్నం చేసే ఒకే వ్యక్తి ఆర్. నారాయణ మూర్తి.సమాజంలో నొక్కబడిన గొంతుల గురించి, మాట్లాడానికి ఒక గొంతు ఉంది.. అతనే ఆర్. నారాయణ మూర్తి. ఆ గొంతు ఎప్పుడు అందరికీ వినపడాలి. ప్రపంచంలో ఏకపక్ష ధోరణి రావడం వల్ల.. రాబోయే జనరేషన్స్ చాలా సంకుచితంగా తయారవుతారు. అలాంటప్పుడు, విభిన్న శైలి ఉన్న నారాయణ మూర్తి సినిమాలు.. తట్టిలేపే శక్తి కలిగివున్నాయని"త్రివిక్రమ్ అన్నారు.

యూనివర్సిటీ సినిమా గురించి త్రివిక్రమ్ మాట్లాడుతూ.. "రెండు గంటలున్న ఈ సినిమాలో పేపర్ లీకులు, కాలేజీ రోజుల నుంచి విద్య అనేది ఇంగ్లీష్?లో ఉండాలా? తెలుగులో ఉండాలా? నిరోద్యోగులు జాబ్ క్యాలెండర్ కోసం ఎదురుచూడటం, లంచాలు ఇచ్చిన వారికే ఉద్యోగాలు వస్తుంటే.. మిగతా యువకుల నిరాశ వంటి అంశాలతో సినిమా అద్భుతంగా తెరెకెక్కిందని త్రివిక్రమ్ చెప్పుకొచ్చారు. ఒక సామజిక అంశాన్ని, అనగదొక్కపడుతున్న ప్రతి విషయాన్ని నిబద్దతో, నిజాయితీగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడం వల్లే అందరిలో నారాయణ మూర్తి అంటే అతి ఎక్కువ గౌరవం అని త్రివిక్రమ్ తెలిపారు.

ముఖ్యంగా రాజీపడకుండా బతికే జీవితం మీకు మాత్రమే సొంతం. అది ఎవ్వరి వల్ల కాదు.. చివరికి రాజీపడకుండా బ్రతకడం నా వల్ల కూడా కాదని త్రివిక్రమ్ అన్నారు. అలాగే, గతంలో ఓ సినిమాలో కీలక పాత్రకి నారాయణమూర్తి గారిని తీసుకోవాలని అనుకున్నట్లు గుర్తుచేసుకున్నారు. ఇక ఎలాంటి క్యారెక్టర్ రోల్స్ చేయడం మూర్తిగారికి ఇష్టం ఉండదని ఎవరో చెప్పినట్లు చెప్పారు త్రివిక్రమ్. అయితే, రెమ్యునరేషన్ ఆఫర్ ఇచ్చి ఆర్. నారాయణ మూర్తి గారిని అస్సలు కొనలేరని కూడా ఫలానా మనిషి తనతో చెప్పినట్లు త్రివిక్రమ్ గుర్తుచేసుకున్నారు. ఇలాంటి సామజిక అంశాలను సినిమా ద్వారా తీసుకొచ్చినప్పుడు, జనం మీరు చెబితేనే వింటారు. ఎందుకంటే.. మీరు సినిమాని డబ్బుల కోసమో, సక్సెస్ కోసమో తీయరు. కేవలం అణిచివేయడుతున్న ప్రతి అంశం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మాత్రమే అని త్రివిక్రమ్ అన్నారు. అందువల్ల యూనివర్సిటీ (పేపర్ లీక్) సినిమా ఆడాలి. ఆగస్టు 22న అందరూ థియేటర్?కి వచ్చి చూడాలని"త్రివిక్రమ్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## తుప్పుపట్టిన ఫ్రిడ్జ్ లు, కత్తులు, బొద్దింకలు, ఈగలు.. హైదరాబాద్‌లో రెస్టారెంట్లు ఇంత దారుణంగా ఉన్నాయా



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ రెస్టారెంట్లు.. జొమాటో, స్విగ్గీల్లో చూసి ఆహో..ఓహో అనుకుంటాం.. కలర్ ఫుల్ బోర్డులతో లొట్టలేసుకుని తినాలన్నట్లు పబ్లిసిటీ ప్రచారం ఉంటుంది.. ఇక ఇన్ఫ్లుయెన్సర్ల రివ్యూలు చూస్తే ఆఫీసు నుంచి ఇంటికి వెళుతూ తినాలి అన్నట్లు ఉంటాయి.. ఇదంతా పైన పటారమే.. ఒక్కసారి ఆ రెస్టారెంట్లలోని కిచెన్ లోకి వెళ్లి చూస్తే తెలుస్తుంది.. యాక్.. థూ.. ఇంత దారుణంగా ఉన్నాయా మన హైదరాబాద్ సిటీలోని రెస్టారెంట్లు అంటారు.. ఇదంతా మేం అనటం కాదండీ.. ఫుడ్ సేఫ్టీ అధికారులు.. 2025, ఆగస్ట్ 12వ తేదీ సిటీలోని 25 టాప్ రెస్టారెంట్లను తనిఖీ చేస్తే.. అందులో 23 రెస్టారెంట్లలో శాంపిల్స్ కలెక్ట్ చేశారు.. అంతేనా ఆయా రెస్టారెంట్లలోని కిచెన్.. వంట గదులు చూసి అవాక్కయ్యారు.. ఛీ.. ఏంటీ ఇలా ఉన్నాయి అంటూ ఓనర్లకు చివాట్లు పెట్టారు.. ఈ పూర్తి వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌లోని ప్రముఖ రెస్టారెంట్లలో ఒకటైన పిస్తా హౌజ్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మొత్తం 25 పిస్తా హౌజ్ బ్రాంచ్‌లలో అధికారులు తనిఖీలు చేసి, వాటిలో 23 చోట్ల శాంపిల్స్ సేకరించారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించారు.

**తనిఖీల్లో వెల్లడైన నిజాలు..**

అధికారులు జరిపిన తనిఖీల్లో అనేక తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి. కిచెన్ పరిసరాలు చాలా అపరిశుభ్రంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కిచెన్‌లో ఎలుకలు, బొద్దింకలు, ఈగలు తిరుగుతున్నట్లు నిర్ధారించారు. నాన్-వెజ్ వంటకాల్లో నిషేధిత సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్నట్లు తేల్చారు. నాన్-వెజ్ ఆహారాన్ని తుప్పు పట్టిన ఫ్రిడ్జ్‌లలో నిల్వ చేయడంతో పాటు, కూరగాయలను కూడా తుప్పు పట్టిన కత్తులతో కట్ చేస్తున్నట్లు అధికారులు కనుగొన్నారు.

ఈ ఉల్లంఘనలపై అధికారులు చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని రెస్టారెంట్లపై కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీల వల్ల నగరవాసుల ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## చెన్నైకి విమానం మళ్లింపు.. స్పీకర్‌కు, రామ్మోహన్ నాయుడుకు ఎంపీల ఫిర్యాదు

**ఢిల్లీకి బయలుదేరిన విమానం చెన్నైకి మళ్లింపు**


**ఎందుకు మళ్లించారో సంస్థ వెల్లడించలేదని ఎంపీల ఫిర్యాదు**

**విమానంలో కేసీ వేణుగోపాల్ సహా ఐదుగురు ఎంపీలు**




**హైదరాబాద్ పెన్ పవర్:**తాము ప్రయాణిస్తున్న విమానాన్ని చెన్నైకి మళ్లించడాన్ని లోక్‌సభ సభ్యులు ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్‌కు చెందిన కేసీ వేణుగోపాల్‌తో సహా ఐదుగురు ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టాలని పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడును కోరారు. పార్లమెంట్ సభ్యులు కేసీ వేణుగోపాల్, కొడికున్నిల్ సురేశ్, ఆదూర్ ప్రకాశ్, కె. రాధాకృష్ణన్, సి. రాబర్ట్ బ్రూస్‌తో సహా 150 మంది ప్రయాణికులతో కూడిన ఎయిరిండియా విమానం ఈ నెల 10న తిరువనంతపురం నుంచి ఢిల్లీకి బయలుదేరింది. మార్గమధ్యంలో సాంకేతిక లోపం తలెత్తడంతో విమానాన్ని చెన్నైకి మళ్లించారు. ఆ సమయంలో బెంగళూరు, కోయంబత్తూరు వంటి ఇతర విమానాశ్రయాలు సమీపంలోనే ఉండగా చెన్నైకి మళ్లించడాన్ని ఎంపీలు ప్రశ్నించారు. ఈ నిర్ణయం వెనుక గల కారణాన్ని సంస్థ వివరించలేదని తెలిపారు. విమానాన్ని చెన్నైకి మళ్లించినప్పటికీ నేరుగా ల్యాండ్ చేయలేదని, అక్కడే గంటకు పైగా చక్కర్లు కొట్టినట్లు ఎంపీలు పేర్కొన్నారు. తొలిసారి ల్యాండింగ్‌కు విఫలయత్నం చేశారని, బహుశా రన్‌వేపై మరో విమానం ఉండటం వల్ల ల్యాండింగ్ విఫలమైందని పైలట్ ప్రకటించారని తెలిపారు. ఎట్టకేలకు అర్ధరాత్రి దాటిన తర్వాత మరో విమానంలో ఢిల్లీకి వెళ్లినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై తాము ఆందోళనలు లేవనెత్తగా తప్పుడు ప్రకటనలు చేశామంటూ ఎయిరిండియా చిత్రీకరించిందని అన్నారు. తద్వారా ఎంపీల ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం చేసినట్లు ఆరోపించారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదం నుంచి దేశం ఇంకా తేరుకోలేదని, కొన్ని నెలలుగా అనేక సాంకేతిక లోపాల ఘటనలు నమోదవుతున్న తరుణంలో ఎయిరిండియా తీరు ఆమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు రాసిన లేఖలో ఎంపీలు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు.

## చందానగర్ బంగారం షోరూంలో.. కాల్పులు జరిపింది వీళ్లే..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లోని చందానగర్ ఖజానా జ్యువెలర్స్ లో కాల్పుల ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. బంగారం షాపులో చోరీకి యత్నించిన దొంగలు సిబ్బందిపై కాల్పులు జరిపి పారిపోయారు. అయితే పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ను రిలీజ్ చేశారు. ముగ్గురు దొంగలు జ్యువెలర్స్ షాపు నుంచి బయటకు వెళుతున్న దృశ్యాలు సీసీటీవీలో కనిపిస్తున్నాయి. ఇందులో ఒకరు హెల్మెట్ పెట్టుకోగా..మరో ఇద్దరు క్యాప్ ధరించి ముఖానికి మాస్క్ పెట్టుకుని చేతిలో తుపాకులు పట్టుకుని ఉన్నారు. ముగ్గురు షాపు నుంచి బయటకు వెళ్లాక అక్కడి నుంచి ఒకే బైక్ పై పారిపోయారు. ముగ్గురు బైక్ పై జహీరాబాద్ వైపు పారిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు.

ఆగస్టు 12న ఉదయం 10: 45కి చందానగర్ లోని ఖజానా జ్యువెల్లరీ దుకాణంలోకి కొందరు దొంగలు చొరబడి చోరీ చేసేందుకు యత్నించారు. ఎదురు తిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. వారు రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ముందుగా తమ వెంట ఉన్న పిస్టల్ తో సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. దుండగులు జరిపిన కాల్పు ల్లో డిప్యూటీ మేనేజర్ కాలికి గాయాలయ్యాయి. తొలుత సిబ్బందిని తుపాకీతో బెదిరించిన దుండగులు లాకర్ కీ అడిగారు. సిబ్బంది అందుకు ఒప్పుకోక పోవడంతో డిప్యూటీ మేనేజర్పై కాల్పులు జరిపారు. లోపల బంగారు ఆభరణాలకు సంబందించిన స్టాల్స్ పగులగొట్టారు. దుకాణ సిబ్బంది పోలీసులకు కాల్ చేశారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకోగా వారిని చూసిన దుండగులు పారిపోయారు. నిందితుల కోసం పది పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు.జిల్లా సరిహద్దులను అలెర్ట్ చేసిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్.. నిందితుల కోసం వేట సాగిస్తున్నారు. దోపిడీకి వచ్చిన దొంగలు రాష్ట్రానికి చెందిన వాళ్లా లేక అంతరాష్ట్ర ముఠానా అనే విషయాన్ని తేల్చేందుకు.. షోరూంలో వేలి ముద్రలు, ఇతర ఆధారాలు సేకరిస్తున్నారు పోలీసులు.పట్టపగలు.. ఉదయం 11 గంటల సమయంలో రద్దీగా ఉండే ఏరియాలోని బంగారం షోరూంను.. దోపిడీ దొంగలు టార్గెట్ చేసి మరీ ఎటాక్ చేయటం అనేది సంచలనంగా మారింది. ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న పోలీసులు.. నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. హైదరాబాద్ విద్యార్థిని శ్రీజ మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్?కు చెందిన విద్యార్థిని శ్రీజ వర్మ దుర్మరణం చెందింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి ఆమె తన అపార్ట్‌మెంట్ నుంచి భోజనం కోసం కారులో రెస్టారెంటుకు వెళ్లింది. తిరిగి వస్తుండగా కారును ఒక ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీజ తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె స్నేహితురాలు కూడా కారులో ఉన్నట్లు సమాచారం. శ్రీజ వర్మ అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసింది.

సిద్దిపేట జిల్లా రామారుకల గ్రామానికి చెందిన శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజ వర్మ, శ్రేయ వర్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ కుటుంబం హైదరాబాద్‌కు వలస వచ్చింది. వారు మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీకృష్ణనగర్‌లో నివాసముంటున్నారు. శ్రీనివాస్ వర్మ డ్రైవర్‌గా పని చేస్తుండగా, ఆయన భార్య ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తోంది. చిన్నకూతురు శ్రేయా వర్మ కూడా ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లింది.

# మునీర్‌ని 'ఛీ' కొడుతున్న పాక్ ప్రజలు.. ట్రంప్ మాత్రం తెగ ప్రేమిస్తున్నాడు ఎందుకంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:**అసిమ్ మునీర్ పాకిస్థాన్ లో అత్యంత వివాదాస్పదమైన ఆర్మీ లీడర్. ఆయన తన సొంత దేశంలోని ప్రజల నుంచే వ్యతిరేకతను పొందుతున్నప్పటికీ అమెరికా మాత్రం స్నేహం పెంచుకుంటోంది. పాకిస్థాన్ లోని రాజకీయాలను, ప్రతిపక్ష నేతల నుంచి జర్నలిస్టులను కూడా తొక్కిపెట్టి తన కనుసన్నల్లో నడిపిస్తున్నాడు మునీర్. ఇదే సమయంలో అమెరికాతో పాక్ సంబంధాలు మెరుగుపడటానికి మునీర్ సెంటర్ గా మారటం అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది.

కేవలం రెండు నెలల్లోనే అమెరికాకు రెండు సార్లు పర్యటించటం.. ప్రెసిడెంట్ ట్రంప్ తర్వాత తాజాగా యూఎస్ మిలిటరీ పెద్దలతో చర్చలు జరపటం రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలపరుస్తోందని వార్తలు వస్తున్నాయి. అలాగే పాక్ లో పెట్టుబడులు పెంచేందుకు సహాయం చేయాలని అమెరికా పెద్దలను రిక్వెస్ట్ చేస్తున్నారు మునీర్. అయితే ఇక్కడ అందరికీ అర్థం కాని విషయం అసలు ట్రంప్ ఒక్కసారిగా ఇండియాను దూరం పెట్టి పాక్ పెద్దలతో ఎందుకు స్నేహం పెంచుకుంటున్నారన్నదే.

వాస్తవానికి దక్షిణ ఆసియాలో పవర ఫుల్ దేశంగా ఇండియా కొనసాగుతోంది. అయితే తన మాట లెక్కచేయని భారత్ పై 50 శాతం, చెప్పింది చేసుకుంటూ పోతున్న పాక్ పై 19 శాతం పన్నులతో దీనిని మార్చాలనుకుంటోంది అమెరికా. ఈ క్రమంలోనే అమెరికా పాక్ లో మెగా ఆయిల్ రిజర్వు కాంప్లెక్స్ నిర్మించటానికి ముందుకొచ్చింది. అలాగే మరిన్ని పెట్టుబడి అవకాశాలను యూఎస్ అన్వేషిస్తోంది. పాక్ సీనియర్ జనరల్స్ అమెరికాను ఆకట్టుకునే విధంగా ప్రవర్తించటమే ట్రంప్ ఆసక్తికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

ఉగ్రవాద నిరోధించటంలో సహాయం, ట్రంప్ సన్నిహితులతో వ్యాపార సంబంధాలు, అమెరికాతో ఎనర్జీ డీల్స్, ఖనిజాల ఒప్పందాలు, క్రిప్టో కరెన్సీ పెట్టుబడులు వంటి అంశాలతో వైట్ హౌస్ మెప్పు పొందుతోంది పాకిస్థాన్. ప్రధానంగా అమెరికాకు ఐఎస్ఐఎస్ కే, తెహరిక్ ఐ తాలిబాన్ పాకిస్థాన్ వంటి సంస్థలను మట్టుకరిపించటంలో సహాయం యూఎస్ మన్ననలు పొందటానికి కారణంగా మారిందని తెలుస్తోంది. దీంతో రానున్న రోజుల్లో అమెరికా తన అత్యాధునిక ఆయుధాలాను పాకిస్థాన్ కి అమ్మేందుకు ముందుకు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు.

# చిన్న పరిశ్రమలకు పెద్ద సాయం.. క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ లోన్స్ లిమిట్ పెంపునకు ప్లాన్..!




**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా ఇటీవల భారతదేశంపై సుంకాలను 50 శాతానికి పెంచటంతో ప్రభుత్వం అప్రమత్తం అవుతోంది. ట్రంప్ టారిఫ్స్ ఎక్కువగా మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ ప్రైజెస్ వ్యాపారాలను దెబ్బ కొట్టనున్నాయి. ఉపాధి అవకాశాలను ఎక్కువగా కల్పించటంతో పాటు.. ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకలా ఉన్న వీటిని కాపాడేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది భారత్.

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా స్మాల్ అండ్ మైక్రో వ్యాపార సంస్థలకు ఎలాంటి గ్యారెంటీ లేకుండా సెంట్రల్ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ కింద అందిస్తున్న లోన్స్ పరిమితిలిని గతంలో ఉన్న రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచాలని ప్లాన్ చేస్తున్నట్లు ప్రభుత్వ అధికారులు వెల్లడించారు. దీంతో టారిఫ్స్ ప్రభావాన్ని చిన్న వ్యాపారులు తట్టుకునేందుకు వీలవుతుందని దీనిపై పూర్తి స్థాయి నిర్ణయం నెలాఖరు నాటికి ఫైనల్ అవుతుందని సదరు అధికారులు మనీకంట్రోల్ వార్తా సంస్థకు వెల్లడించారు. దీనిపై చర్చిచేందుకు రిజర్వు బ్యాంకుతో ప్రభుత్వ సంప్రదింపులు జరగగా.. దీనికి క్యాబినెట్ ఆమోదం అవసరం లేదని కేవలం ఒక నోటిఫికేషన్ ఇస్తే సరిపోతుందని తెలిసింది. ఆగస్టు 21 తర్వాత దీనికి సంబంధించిన ప్రకటన రావొచ్చని తెలుస్తోంది. చిన్న పరిశ్రమలకు అందించే రుణాలను క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఆధీనంలో ఉంటాయి. 2010లో ప్రారంభించబడిన ఈ స్కీమ్ ఏదైనా సందర్భంలో సంస్థ రుణ చెల్లింపుల్లో విఫలమైతే 75-90 శాతం వరకు చెల్లించాల్సిన రుణాన్ని బ్యాంకులకు రీపే చేస్తుంది. చిన్న పరిశ్రమల వ్యాపారాలను దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం ఎగుమతుల ప్రోత్సాహకాలను అందించే విధంగా యూరప్,
యూకే, పెరు, చిలీ, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాలకు ప్రణాళికను రూపొందిస్తోంది. ఈ చర్యలు అమెరికా ఆంక్షలతో నష్టపోతున్న వ్యాపారులకు ఊరటను అందిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# హైదరాబాద్, సికింద్రాబాద్ సహా దేశంలోని 6,115 రైల్వే స్టేషన్లలో ఫ్రీ వైఫై సేవలు




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని రైల్వే ప్రయాణికులకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. కేంద్ర ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో దేశవ్యాప్తంగా 6,115 రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నెల 8న రాజ్యసభలో అధికారికంగా వెల్లడించారు.

రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. "దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి. ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు. దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం" అని ఆయన తన ప్రకటనలో స్పష్టం చేశారు. రైల్‌టెల్ సంస్థ ఆధ్వర్యంలో 'రైల్‌వైర్' పేరుతో ఈ ఉచిత వైఫై సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ ఉచిత వైఫై సేవలు అందుబాటులో ఉన్న ప్రధాన స్టేషన్ల జాబితాలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లు కూడా ఉన్నాయి. వీటితో పాటు న్యూఢిల్లీ, ముంబై సెంట్రల్, చెన్నై సెంట్రల్, హౌరా, బెంగళూరు (యశ్వంత్‌పుర్), అహ్మదాబాద్, భోపాల్, పుణె, భువనేశ్వర్, అమృత్‌సర్, ఎర్నాకుళం, ప్రయాగ్‌రాజ్ వంటి అనేక నగరాల్లోని స్టేషన్లలో కూడా ఈ సౌకర్యం కల్పించారు.

ప్రయాణికులు తమ స్మార్ట్‌ఫోన్లలో వైఫై ఆప్షన్ ద్వారా 'రైల్‌వైర్' నెట్‌వర్క్‌ను ఎంచుకుని, తమ మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. అనంతరం ఫోన్‌కు వచ్చే ఓటీపీ (%్యూ%)ని ఎంటర్ చేయడం ద్వారా ఉచిత ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవచ్చు.

ఈ సేవలతో ప్రయాణికులు స్టేషన్ ప్రాంగణంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్ పనులు చేసుకోవడానికి, వీడియోలు చూడటానికి వీలు కలుగుతుంది.

## 'కాల్చి పారేస్తా' అన్న పులివెందుల డీఎస్పీపై అంబటి రాంబాబు ఫైర్

- పులివెందుల వైసీపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ కార్యకర్తలకు డీఎస్పీ వార్నింగ్
- పోలీసు ఉద్యోగం ఇచ్చింది ప్రజలను కాల్చిపారేయడానికా? అని ప్రశ్నించిన అంబటి
- చంద్రబాబు, డీఐజీ అండగా ఉన్నారని అహంకారమా? అని మండిపాటు
- ఇది డీఎస్పీ అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్య
- వైసీపీ కార్యకర్తల గుండెలు మండిపోతున్నాయన్న అంబటి



**హైదరాబాద్ పెన్ పవర్:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు ముగిశాయి. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లను మాత్రమే ఓటు వేసేందుకు లోపలకు అనుమతించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను భారీ భద్రత మధ్య కడపకు తరలిం చనున్నారు. మరోవైపు, పోలింగ్ జరగుతున్న సమయంలో పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి ఆ పార్టీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి వచ్చారు. ఈ క్రమంలో అవినాశ్ ను పోలీసులు వైసీపీ కార్యాలయంలోనే నిర్బంధించారు. దీంతో, అక్కడకు పెద్ద సంఖ్యలో చేరుకున్న వైసీపీ కార్యకర్తలు హంగామా సృష్టించారు. ఈక్రమంలో అక్కడి నుంచి వెళ్లిపోవాలని కార్యకర్తలను డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశించారు. దీంతో, వైసీపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో, అక్కడే ఉన్న పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ వైసీపీ కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాల్చిపడేస్తా నా కొ..కా.. నువ్వు తాగి మాట్లాడొద్దు... ఏమనుకుంటున్నావ్.. యూనిఫాం ఇక్కడ" అంటూ గట్టిగా హెచ్చరించారు. డీఎస్పీ వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. పోలీసు ఉద్యోగం ఇచ్చింది ప్రజలను కాల్చిపారేయడానికా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డీఐజీ ప్రవీణ్ అండగా ఉన్నారని అహంకారమా? అని మండిపడ్డారు. కార్యాలయంలో ఓవైపు ఎంపీ ఉండగానే... బయట కార్యకర్తలను కాల్చిపారేస్తాను అనడం డీఎస్పీ అహంకారానికి నిదర్శన మని అన్నారు. టీడీపీని గెలిపించడానికే ఖాకీ దుస్తులు వేసుకున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాకీ బదులు పచ్చ చొక్కాలు వేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. కేవలం రెండు జడ్పీటీసీల కోసం చంద్రబాబు ఇంత దారుణాలకు ఒడిగట్టాలా? అని అంబటి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు వందేళ్ల వెనుకకు తీసుకెళ్లారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రారంభించిన ఈ సంప్రదాయం ఆయనను, ఆయన కుమారుడిని వెంటాడదా? అని వ్యాఖ్యానించారు. ఈరోజు జరిగిన పరిణామాలతో వైసీపీ కార్యకర్తల గుండెలు మండిపోతున్నాయని చెప్పారు.

## వీధి కుక్కలపై సుప్రీంకోర్టు ఆదేశాలు...

## రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని వీధి కుక్కలన్నింటినీ వెంటనే పట్టుకుని షెల్టర్లకు తరలించాలంటూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఆదేశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇది దశాబ్దాలుగా అనుసరిస్తున్న మానవతా, శాస్త్రీయ విధానాలకు తిరోగమనమని ఆయన మంగళవారం నాడు విమర్శించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ఈ మూగజీవాలు తొలగించాల్సిన సమస్యలు కావు. అన్నింటినీ ఒకేసారి తరలించడం క్రూరమైన, అవివేకమైన చర్య. షెల్టర్లు, సంతాన నియంత్రణ (స్టెరిలైజేషన్), వ్యాక్సినేషన్, సామాజిక సంరక్షణ ద్వారా వీధులను సురక్షితంగా ఉంచవచ్చు. ప్రజల భద్రత, జంతు సంక్షేమం రెండూ సమాంతరంగా సాధ్యమే" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ప్రజల భద్రత, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై కుక్కల దాడుల గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు, సోమవారం ఈ ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పరిస్థితి తీవ్రంగా ఉందని వ్యాఖ్యానించింది. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్‌లోని మున్సిపల్ కార్పొరేషన్లు వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించింది. షెల్టర్లు లేనిచోట తక్షణమే నిర్మించి, 8 వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. కుక్కల తరలింపును అడ్డుకునే సంస్థలు లేదా వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే జంతు హక్కుల కార్యకర్తలు, జంతు ప్రేమికులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఇండియా గేట్ వద్ద ఆందోళనకు దిగిన పలువురిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ తీర్పు దిగ్భ్రాంతికరమని, జంతు జనన నియంత్రణ (2003) చట్టానికి విరుద్ధమని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ యానిమల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్స్ (%ఖీ×ూూూ%), పెటా (%ూజుూూ%) వంటి సంస్థలు ఆరోపించాయి. కుక్కలను వాటి ప్రాంతాల నుంచి తరలిస్తే, ఆ ప్రదేశంలోకి వ్యాక్సిన్లు వేయని కొత్త కుక్కలు వచ్చి చేరతాయని, దీనివల్ల సమస్య మరింత పెరుగుతుందని ఆ సంస్థలు వాదిస్తున్నాయి. ఈ తీర్పుపై నివాస సంక్షేమ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుండగా, జంతు ప్రేమికులు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## మెరుగైన కంటి చూపు కోసం 'స్పెషల్ టీ'!

చాలామంది జామ పండ్లను తింటారు కానీ, దాని ఆకుల్లో ఉన్న ప్రయోజనాల గురించి తక్కువ మందికి తెలుసు. జామ ఆకుల్లో కంటి ఆరోగ్యానికి తోడ్పడే అద్భుతమైన గుణాలు ఉన్నాయని ఇటీవల పరిశోధనల్లో వెల్లడైంది. జామ ఆకులతో చేసిన టీ తాగడం వల్ల కంటి చూపు మెరుగుపడటమే కాకుండా, కంటి ఆరోగ్యం కూడా మెరుగవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ టీని ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**కావాల్సిన పదార్థాలు**

**కొన్ని జామ ఆకులు, ఒక టీస్పూన్ తేనె, రెండు కప్పుల నీరు.**

**తయారీ విధానం:** మొదట జామ ఆకులను శుభ్రంగా కడగాలి. ఒక గిన్నెలో రెండు కప్పుల నీరు పోసి, బాగా మరిగించాలి. నీరు మరిగిన తర్వాత, అందులో శుభ్రం చేసిన జామ ఆకులను వేసి, ఐదు నుంచి పది నిమిషాల పాటు తక్కువ మంట మీద మరిగించాలి. నీరు గోధుమ రంగులోకి మారిన తర్వాత, స్టవ్ ఆఫ్ చేసి, ఆ నీటిని వడకట్టాలి. చివరిగా, వడకట్టిన టీలో తేనె కలిపి తాగితే సరిపోతుంది.


**ప్రయోజనాలు**

జామ ఆకుల్లో విటమిన్ ఏ, విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు కంటికి అవసరమైన శక్తిని అందించి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. అలాగే, కంటికి సంబంధించిన వ్యాధులు రాకుండా నిరోధిస్తాయి. ఈ టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల కంటి అలసట తగ్గి, కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

## కోవిడ్ మహమ్మారి.. మన మెదడులను వృద్ధాప్యంలోకి నెట్టివేసిందా?..

# కొత్త అధ్యయనంలో షాకింగ్ నిజాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**కోవిడ్-19 మహమ్మారి ప్రపంచాన్ని ఎంతగా కుదిపేసిందో మనందరికీ తెలుసు. లక్షల ప్రాణాలను బలిగొని, కోట్లాది మందిని అనారోగ్యం పాలు చేసిన ఈ వైరస్.మహమ్మారి ముగిసిన తర్వాత కూడా అనేక ఆరోగ్య సమస్యలను సృష్టించింది. గుండెపోటు మరణాలు పెరగడానికి కోవిడ్ ఒక కారణమని వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాజాగా జరిగిన కొన్ని అధ్యయనాలు మరో షాకింగ్ విషయాన్ని వెల్లడించాయి. అదే బ్రెయిన్ ఏజింగ్ (మెదడు వృద్ధాప్యం) సమస్య.



**కోవిడ్-19 వల్ల మెదడు వృద్ధాప్యం..**

కోవిడ్-19 బారిన పడిన వ్యక్తుల మెదడుపై జరిగిన పరిశోధనల్లో వారి మెదడు సాధారణం కంటే వేగంగా వృద్ధాప్యానికి గురవుతోందని తేలింది. ఈ పరిస్థితిని 'బ్రెయిన్ ఏజింగ్' అని పిలుస్తారు. దీని కారణంగా మెదడు పనితీరు మందగించడం, జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయి?**

మెదడు పరిమాణంలో మార్పులు.. బ్రిటన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు జరిపిన ఒక అధ్యయనంలో కోవిడ్ సోకిన వారి మెదడులో కీలక భాగాలు సంకోచించినట్లు కనుగొన్నారు. ముఖ్యంగా వాసన, రుచిని గుర్తించే ప్రాంతాల్లో మెదడు కణజాలం దెబ్బతిన్నట్లు గుర్తించారు.

జ్ఞాపకశక్తిపై ప్రభావం..న్యూరాలజీ జర్నల్‌లో ప్రచురించిన మరో పరిశోధనలో కోవిడ్ బారిన పడిన వ్యక్తులలో జ్ఞాపకశక్తి తగ్గినట్లు, ఆలోచనా సామర్థ్యం మందగించినట్లు వెల్లడైంది.

మెదడువాపు (ఇన్‌ఫ్లమేషన్)..కోవిడ్-19 వైరస్ మెదడులో వాపును ( కలిగిస్తుంది. ఇది మెదడు కణాలను దెబ్బతీయడం వల్ల బ్రెయిన్ ఏజింగ్ ప్రక్రియ వేగవంతం అవుతుంది.

నాటింగ్‌హామ్ విశ్వవిద్యాలయంలో న్యూరోఇమేజింగ్ నిపుణుడు అలీ-రెజా మొహమ్మది-నెజాద్ నేతృత్వంలో జరిగిన ఈ పరిశోధన.. 2006 నుంచి 5లక్షల మంది వాలంటీర్ల మెదడు స్కాన్లు, ఆరోగ్య ఫలితాలను ట్రాక్ చేస్తున్న ఆరోగ్య వనరు అయిన %ఖఖ% బయోబ్యాంక్ నుంచి డేటాను తీసుకున్నారు.

దాదాపు 1000 మంది వ్యక్తుల నుంచి మెదడు స్కాన్‌లను విశ్లేషించిన పరిశోధకులు..సగటు వ్యక్తిలో మెదడు వృద్ధాప్యం వేగంగా పెరుగుతున్నట్లు సంకేతాలు కనిపించాయని ఇది దాదాపు 5.5 నెలల అదనపు వృద్ధాప్యానికి సమానమని కనుగొన్నారు. ఈ మార్పులు పురుషులు ,సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల నుంచి వచ్చిన వ్యక్తులలో ఎక్కువగా కనిపించాయని అధ్యయనాల్లో తేలింది.

కోవిడ్-19 తర్వాత ఎదురయ్యే సాధారణ సమస్యలు

బ్రెయిన్ ఏజింగ్ సమస్యతో పాటు కోవిడ్-19 తర్వాత చాలా మందిలో కనిపించే ఇతర లక్షణాలు ఇవే..

ఈ సమస్యలు దీర్ఘకాలం కొనసాగితే వాటిని లాంగ్ కోవిడ్ (%ాశీఅస్త్ర జశీజఱస%) అని పిలుస్తారు. ఈ సమస్యలపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. కోవిడ్ బారిన పడిన వారు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం ముఖ్యం అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

నిపుణుల అభిప్రాయం

ఈ అధ్యయనం బలమైన ఆధారాలను అందిస్తున్నప్పటికీ ఈ మార్పులు దీర్ఘకాలిక ప్రభావాలను చూపుతాయా లేదా అనేది అస్పష్టంగానే ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఇప్పటికీ ఒక పరికల్పన అని ఈ అధ్యయనంలో పాల్గొనని కొలంబియా విశ్వవిద్యాలయంలోని న్యూరోసైకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఆడమ్ బ్రిక్‌మాన్ అన్నారు.

అయినప్పటికీ బ్రిక్మ్యాన్ ,ఇతరులు తమ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు చురుకైన చర్యలు చేపట్ట వచ్చని అంగీకరిస్తున్నారు. క్రమం తప్పకుండా శారీరక శ్రమ, తగినంత నిద్ర, సామాజిక సమావేశాలు,ఒత్తిడిని కంట్రోల్ చేసుకోవడం వంటి అలవాట్లు ఆరోగ్యకరమైన మెదడు వృద్ధాప్యానికి గురికాకుండా మద్దతు ఇస్తాయని తేలింది.సరైన రక్తపోటు మన మెదడు వృద్ధాప్యాన్ని నెమ్మదిగా చేయడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

# ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వీధికుక్కల తరలింపునకు సుప్రీం ఆదేశం

- బహిరంగ ప్రదేశాల నుంచి షెల్టర్లకు మార్చాలని సూచన
- సుప్రీం తీర్పుపై మేనకా గాంధీ తీవ్ర విమర్శలు
- ఇది ఆచరణ సాధ్యం కాదని, పర్యావరణానికి హానికరమని వ్యాఖ్య
- కుక్కలను తొలగిస్తే ఎలుకలు, కోతులు పెరుగుతాయని హెచ్చరిక
- గతంలో పారిస్‌లో జరిగిన ఉదంతాన్ని గుర్తు చేసిన మేనకా గాంధీ




**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని బహిరంగ ప్రదేశాల్లో ఉన్న వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఈ తీర్పుపై బీజేపీ ఎంపీ, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ తీవ్రంగా స్పందించారు. ఈ నిర్ణయం ఆచరణకు సాధ్యం కాదని, కుక్కలను తొలగిస్తే పారిస్‌లో లాగా ఎలుకల సమస్య పెరిగిపోతుందని ఆమె హెచ్చరించారు.ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లోని వీధుల్లో తిరిగే కుక్కలను తక్షణమే తొలగించి, పునరావాస కేంద్రాల్లో ఉంచాలని సోమవారం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశంపై మేనకా గాంధీ స్పందిస్తూ, ఇది ఆర్థికంగా సాధ్యం కాదని, పర్యావరణ సమతుల్యతకు తీవ్ర హాని కలిగిస్తుందని విమర్శించారు. ఈ చర్య వల్ల ఊహించని పరిణామాలు ఎదురవుతాయని ఆమె అభిప్రాయపడ్డారు.

కుక్కలు ఒక ప్రాంతంలో లేకపోతే, ఆ ఖాళీని భర్తీ చేయడానికి కొత్తవి వస్తాయని ఆమె అన్నారు. "ఢిల్లీ నుంచి కుక్కలను తొలగిస్తే, 48 గంటల్లోనే ఘజియాబాద్, ఫరీదాబాద్ నుంచి మూడు లక్షల కుక్కలు ఆహారం కోసం ఇక్కడికి వస్తాయి. కుక్కలు లేకపోతే కోతులు రోడ్లపైకి వస్తాయి. ఇది నేను నా సొంత ఇంటి వద్దే చూశాను" అని ఆమె వివరించారు.

తన వాదనకు బలం చేకూరుస్తూ ఆమె 1880లలో పారిస్‌లో జరిగిన ఘటనను గుర్తుచేశారు.

"అప్పట్లో పారిస్‌లో కుక్కలు, పిల్లులను తొలగించినప్పుడు, నగరంలో ఎలుకల బెడద విపరీతంగా పెరిగిపోయింది" అని తెలిపారు. వీధికుక్కలు సహజంగా ఎలుకలను నియంత్రించే జీవులని ఆమె పేర్కొన్నారు.

పారిస్ చారిత్రక తప్పిదం: కుక్కలను చంపితే.. ఎలుకలు పెరిగిపోయాయి!

నగరాన్ని ఆధునికంగా, పరిశుభ్రంగా మార్చాలన్న సదుద్దేశంతో తీసుకున్న ఒక నిర్ణయం ఎలా బెడిసికొడుతుందో చెప్పడానికి 1880ల నాటి పారిస్ నగర చరిత ఒక ఉదాహరణ. రేబిస్ వ్యాధిని అరికట్టడానికి అధికారులు చేపట్టిన ఒక చర్య.. అనుకోకుండా మరో పెద్ద ఉపద్రవానికి దారితీసింది. ఒక సమస్యను పరిష్కరించబోయి, అంతకంటే పెద్ద సమస్యను కొనితెచ్చుకున్న విచిత్రమైన ఘటన ఇది.

19వ శతాబ్దం చివరిలో పారిస్ వీధులు కుక్కలతో నిండిపోయాయి. ఆ రోజుల్లో కుక్కలను రేబిస్ వ్యాధిని, ఈగలను, మురికిని వ్యాప్తి చేసే ప్రమాదకరమైన జీవులుగా పరిగణించేవారు. నగరాన్ని శుభ్రంగా, సురక్షితంగా మార్చాలనే లక్ష్యంతో, 1880లలో పారిస్ యంత్రాంగం వీధి కుక్కలను పెద్ద ఎత్తున నిర్మూలించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ చర్యతో రేబిస్ భయం తొలగిపోతుందని అంతా భావించారు.

అయితే, వారు ఊహించని పరిణామం ఎదురైంది. కుక్కలు లేకపోవడంతో నగరంలో ఎలుకల జనాభా అదుపుతప్పి, విపరీతంగా పెరిగిపోయింది. మురుగు కాలువల్లో ఉండే ఎలుకలు ఏకంగా ఇళ్లపై దండయాత్ర చేయడం మొదలుపెట్టాయి. దీంతో పారిస్ వాసులు రేబిస్ భయం నుంచి బయటపడినా, ఎలుకల బెడదతో కొత్త సమస్యను ఎదుర్కోవాల్సి వచ్చింది. శుభ్రత కోసం చేసిన ప్రయత్నం, నగరాన్ని మరింత అపరిశుభ్రంగా మార్చేసింది.